క్లుప్తంగా

రేపు పెంచలకోనలో శ్రీవారి వసంతోత్సవాలు

రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం నుంచి వసంతోత్సవాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. స్వామి వారికి వేసవి తాపాన్ని తగ్గించేందుకు చైత్రమాసం వసంత రుతువులో వసంతోత్సవాలు నిర్వహించడం ఆచారమన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 7 గంటలకు శేషవాహనం, 22వ తేదీ రాత్రి 7 గంటలకు హంస వాహనం, 23వ తేది రాత్రి 7 గంటలకు గజవాహన సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వసంతోత్సవాలకు శనివారం రాత్రి అంకురార్పణ జరుగుతుందని అధికారులు వివరించారు.

రాపూరమ్మ జాతర ప్రారంభం


పొలిమేర పొంగళ్లు పెట్టేందుకు వెళుతున్న మహిళలు

రాపూరు: మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జాతరను నిర్వహించనున్నారు. తొలిరోజు సంప్రదాయం ప్రకారం రాపూరు గ్రామ పెద్ద గొల్ల పెద్ద కాపు ఇంటిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అమ్మవారికి అంకురార్పణ, అభిషేకం, పుట్టమట్టి తీసుకువచ్చి అమ్మవారికి ఆహ్వానం పలికారు. దీంతో జాతర ప్రారంభమైనట్టు నిర్వాహకులు తెలిపారు.

అత్యవసర మార్గాలను వినియోగించుకోవాలి

రాపూరు: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసర మార్గాలను వినియోగించుకోవాలని అగ్నిమాపక అధికారి కుప్పయ్య కోరారు. ఆయన శుక్రవారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

కోట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం అధికారులు ప్రైవేట్ హాస్పిటల్స్ వద్ద అవగాహన కల్పించారు. ప్రమాదాల నుంచి తప్పించుకోవడంపై మాక్ డ్రిల్ చేశారు. ఎస్ఎఫ్‌వో హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వెంకటగిరిలో నేదురుమల్లి ప్రచారం

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి శనివారం వెంకటగిరి మున్సిపాలిటీలోని 1, 2, 3, 4 వార్డుల్లో ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు నేదురుమల్లి కార్యాలయ వర్గాలు ఒక ప్రకటన విడుదల చేశారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రేపు డక్కిలిలో..

డక్కిలి: వైఎస్సార్‌సీపీ వెకంటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు మండలంలోని డి.వడ్డిపల్లి, మాధవయ్యపాళెం, దేవులపల్లి, మార్లగుంటలో ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

ఎన్‌బీకేఆర్‌లో క్యాంపస్ ఇంటర్వ్యూలు

కోట: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో శుక్రవారం చెన్నైకి చెందిన నెల్‌కాస్ట్ కంపెనీ ప్రతినిధులు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బీటెక్ ఫైనలియర్ విద్యార్థులు 60 మంది ఉద్యోగాలకు అర్హత సాధించినట్లు కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కిషంధర్ తెలిపారు. కంపెనీల హెచ్‌ఆర్‌లు ఎన్ఎస్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం

పెళ్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూ.988కోట్లు నిధులు విడుదల చేయడంపై చిల్లకూరు, తాళ్వాయిపాడు, బంగారంపేట గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు పగడాల హరిబాబురెడ్డి, కుమారి కల్పన, దేవారెడ్డి నాగేంద్రరెడ్డి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా రెండో విడత రూ.988 కోట్ల నిధులు విడుదల చేయడం చాలా సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.

టీచర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలి

కలువాయి: టీచర్లు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. ఆయన శుక్రవారం హెచ్‌ఎంలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఓటు పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలని ఎంఈవోలు బాలకృష్ణారెడ్డి, శేషగిరిరావు కోరారు.

21న ప్రవేశ పరీక్ష

దొరవారిసత్రం/తడ: దొరవారిసత్రం మండలం మావిళ్లపాడు, తడలోని ఆదర్శ పాఠశాలల్లో 2024–25 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి 21న పరీక్ష నిర్వ హిస్తున్నట్టు ప్రిన్సిపాళ్లు సీహెచ్ సుమలత, కె.సౌజన్య తెలిపారు. దరఖాస్తు చేస్తున్న విద్యార్థులు హాల్ టికెట్లతో పరీక్షకు హాజరుకావాలన్నారు. హాల్ టికెట్ పొందని వారు నేరుగా పాఠశాల వద్ద తీసుకోవచ్చని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి ఉదయం 8.30 కల్లా హాజరుకావాలని తెలిపారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్
- ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు


తూర్పుకనుపూరులో వైఎస్సార్‌సీపీ నాయకులతో మేరిగ మురళీధర్

చిల్లకూరు : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యేగాగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని మేరిగ మురళీధర్ కోరారు. ఆయన శుక్రవారం తూర్పుకనుపూరు పంచాయతీ అదలవారిపాళెం, పోసిన వారిపాళెం, బల్లవోలు, వేళ్లపాళెం పంచాయతీ కాకువారిపాళెంలో ప్రచారం చేశారు. ముందుగా ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. విద్య, వైద్య రంగాల్లో విశేష మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. పిల్లలకు కార్పొరేట్ విద్య అందిస్తున్నారని వెల్లడించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కింద డాక్టర్లను ఇంటి వద్దకు పంపించి వైద్య సేవలు అందిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు యధావిధిగా జరగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీని మరోసారి ఆదరించి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. తీర గ్రామాల్లో రైతులు నేటికి కొంత మంది తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కు లేక ఇబ్బంది పడుతున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి తన వంతు కృసి చేస్తానన్నారు. ఆయనకు గ్రామాల్లో ఘన స్వాగతం లభించింది. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, వైస్ ఎంపీపీ వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ యద్దల మధుసూదన్‌రెడ్డి, నాయకులు మారంరెడ్డి అమరనాథ్‌రెడ్డి, ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, దువ్వూరు కిరణ్ రెడ్డి, అన్నాడి శెట్టి మల్లికార్జున్, ఒబ్బాయి శివకుమార్, గారా వంపీ తదితరులు పాల్గొన్నారు.


తీర ప్రాంత గ్రామాల్లో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్ తదితరులు

వైఎస్సార్‌సీపీ విస్తృత ప్రచారం


నాయుడుపేటలో ప్రచారం చేస్తున్న నాయకులు




సూళ్లూరుపేటలో..

నాయుడుపేటటౌన్: బడుగు, బలహీన వర్గాలతో పాటు అందరి సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో 25 వార్డుల్లో శుక్రవారం కౌన్సిలర్లు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిలను ఫ్యాను గుర్తుకు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ కరపత్రాలను అందిస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక పట్టణంలో మహిళలతో కలిసి ఇంటింట ప్రచారం చేస్తున్నారు. వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, దేవారెడ్డి వెంకట రమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ గాధంశెట్టి మోహన్‌రావు, యస్థాని రామకృష్ణాపురం, ముకాంబికా వీధి, ఆర్ముగం నగర్ దర్గా రోడ్డు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. 9 వార్డు కౌన్సిలర్ కావేరిపాకం అశోక్‌కుమార్, భాను ప్రసాద్, జేసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడకుమార్, విద్యార్థి విభాగ పట్టణ అధ్యక్షుడు తేజారెడ్డి, మెస్ భాస్కర్ రెడ్డి, రాగి శేషాగిరి. ముస్లింలు నేతలు రఫీ పట్టణంలో ప్రచారం నిర్వహించారు. తుమ్మూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ రైతు విభాగ రాష్ట్ర కార్యాదర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి, పగడాల శివ ప్రదీప్, దార రవి, పాలేటి నాగార్జున, తుంగా వీరయ్య, సాధుశాంతి, షేక్ షబ్బీర్, కౌన్సిలర్లు ప్రచారం చేశారు. మండలంలోని కల్లిపేడు, అయ్యప్పరెడ్డిపాళెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల కోసం నేతలు ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ధనలక్ష్మి, ఒట్టురు రాధ, ఒట్టురు కిషోర్‌యాదవ్, కామిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో...

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని అటకానితిప్ప గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నేతలు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నేతలు జెట్టి వేణు, అల్లూరు రమేష్‌రెడ్డి, చిలకా యుగంధర్, బద్దెపూడి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


నాయుడుపేటలో ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు


నాయుడుపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నేతలు

హెచ్‌ఎంకు ఘన సన్మానం

సైదాపురం: స్థానిక ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్కాకుల నరసింహ ప్రసాద్ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. సెలవుల నేపథ్యంలో శుక్రవారమే ఉద్యోగ విరమణ చేశారు. ఆయనను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఎంఈవో దయాకర్ మాట్లాడుతూ హెచ్‌ఎం లక్కాకుల నరసింహప్రసాద్ విద్యార్థులకు ఉత్తమ బోధనలు అందించారని తెలిపారు. ఆయన సేవలు మరవలేవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో –2 సుప్రియ, ఉపాధ్యాయులు వాసుదేవకుమార్, శ్రీనివాస రావు, కాంతారావు, వెంకటయ్య పాల్గొన్నారు.

22 మంది వలంటీర్ల రాజీనామా



రాపూరు: మండలంలో వివిధ సచివాలయాల్లో పనిచేస్తున్న 22 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనా మా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవోకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న తమను ప్రతిపక్ష పార్టీల నాయకులు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆరోపించారు. అందుకు నిరసనగా రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరపున ప్రచారం చేస్తామన్నారు.

సైదాపురంలో 12 మంది..



సైదాపురం : మండలంలోని తురిమెర్ల గ్రామ సచివాలయం పరిధిలో 12 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్యకు అందజేశారు. వారు మాట్లాడుతూ టీడీపీ, జనసేన నేతలు తమపై లేనిపోని ఆరోపణలు చేయడం వల్లే తాము రాజీనామా చేసినట్టు తెలిపారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి


మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం రాత్రి తమిళనాడుకు చెందిన వీరపాండ్య కట్టబొమ్మన వ్యాపార సంఘం నేతలు, వస్త్ర వ్యాపారులతో సమావేశమయ్యారు. వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎస్వీబీసీ చైర్మన్ వీబీ సాయికృష్ణయాచేంద్ర మాట్లాడుతూ తమిళనాడు నుంచి వెంకటగిరికి వలస వచ్చి జీవిస్తున్న వ్యాపారులకు తగిన గుర్తింపు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బొలిగర్ల మస్తాన్‌యాదవ్, దొంతుబాల, వార్డు కౌన్సిలర్లు ధనియాల రాధ, కళ్యాణి, వహిదా, పి లక్ష్మి, ఆరి శంకరయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్కులు

వాకాడు/చిల్లకూరు : తహసీల్దార్ కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసినట్లు నోడల్ అధికారులు తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫారం–12 పూర్తి చేసి ఎన్నికల విధులకు సంబంధించిన ఆర్డర్ నకలు, ఓటరు ఐడీ, ఉద్యోగి గుర్తింపు కార్డు జత చేసి 22లోగా సంబందిత తహసీల్దార్‌కు అందజేయాలని సూచించారు.

సూళ్లూరుపేటలో మూడు నామినేషన్లు


సూళ్లూరుపేట: నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కిలివేటి సుభాషిణి


నామినేషన్ పత్రాలు అందజేస్తున్న కొడవలూరు దామోదర్‌రెడ్డి

సూళ్లూరుపేట: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తరపున ఒక సెట్ నామినేషన్‌ను శుక్రవారం ఆయన సతీమణి సుభాషిణి దాఖలు చేశారు. సంజీవయ్య గురువారం నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన సతీమణి డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీ రెండు సెట్లు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గాడి తిలక్ బాబు రెండు సెట్లు నామినేషన్ వేశారు. నియోజకవర్గ ఎన్నికల అధికారి చంద్రమునికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

రెండో రోజు 3 నామినేషన్లు దాఖలు

గూడూరు రూరల్ : గూడూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి రెండో రోజు శుక్రవారం ప్రధాన పార్టీల అభ్యర్థులు మూడు నామినేషన్లు దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తరపున కొడవలూరు దామోదర్‌రెడ్డి ఒక సెట్ నామినేషన్ పత్రాలు అందజేసినట్టు తెలిపారు. అదే విధంగా టీడీపీ నుంచి పాశిం సునీల్‌కుమార్, ఆయన సతీమణి గోను సంధ్యారాణి నామినేషన్లు దాఖలు చేశారు.

జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు




సైదాపురం: ప్రచారం చేస్తున్న నేతలు, కోట: టెంకాయతోపులో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి

సైదాపురం: జగనన్న పాలనలో ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. ఆయన శుక్రవారం జేసీఎస్ మండల కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసులు రాజు సారథ్యంలో మండలంలోని రాజుల ఎరుగుంట పాళెంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. సర్పంచ్ గుంటమడుగు గీతాంజలి, సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె.మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రెడ్డి, అబ్బిరాజు, కోటారెడ్డి, శంకర్‌యాదవ్, దామోదర్‌రాజు, గంగాధర్‌యాదవ్, ర మేష్, సుబ్బయ్య, బాలయ్య, వెంకటయ్య, సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, శంకర్‌రెడ్డి, ఉసా మధు, వివేక్ సింహ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన

కోట: పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన శుక్రవారం పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కోట పంచాయతీలోని ఆకుతోటవీధి, టెంకాయతోపు, బజారువీధి, ముస్లింవీధిలో ప్రచారం చేశారు. సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్, ఉపసర్పంచ్ గాది భాస్కర్ పాల్గొన్నారు.

ఆదుకునే వారికే అండగా ఉంటాం


పొలంబడి నిర్వహిస్తున్న అధికారులు

"గతంలో రైతు అంటే ప్రతి ఒక్కరూ చిన్నచూపు చూసేవారు.. వ్యవసాయం దండగ అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఉండేది కాదు. నష్టాలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే పరిహారం కోసం వచ్చారని కించపరిచారు. విద్యుత్ బిల్లులు చెల్లించలేదని కేసులు పెట్టి వేధించారు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో మాయమాటలు చెప్పి రైతులను బుట్టలో వేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటి నాయకులను ఎవరూ నమ్మరు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి, నేనున్నాను అని భరోసా ఇచ్చిన నేతకే అండగా ఉంటాం. కల్లబొల్లిమాటలు చెప్పేవారికి తగిన బుద్ధి చెబుతాం" అని రైతులు చెబుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్

రైతు సంక్షేమ ప్రభుత్వమే రావాలి



రైతుల సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వమే అధికారంలోకి రావాలి. విపత్కర పరిస్థితుల్లో రైతులను ఆదుకునే నాయకుడే రావాలి. నేను వరి పంట సాగుచేశా. పుట్టి ధర రూ.22 వేల వరకు గిట్టుబాటైంది. గతంలో రూ.12 వేలు కూడా గిట్టుబాటు కాలేదు. హామీ నిలబెట్టుకునే నాయకుడికే ఓటు వేస్తా!

–రాంమోహన్, వీర్లగునపాడు

అన్నదాత మేలు కోరాలి



అన్నదాత మేలు కోరే నాయకుడే రావాలి. గత పాలకుల కాలంలో రైతుల సంక్షేమం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనికి భిన్నంగా గత ఐదేళ్లలో వివిధ సంక్షేమ పథకాలతో రైతులకు ఎంతో మేలు జరిగింది. మంచి పాలకులకు దేవుళ్లు సైతం తోడుంటారనేందుకు నిదర్శనంగా వరుణ దేవుడు సైతం వెన్నంటి నిలిచి ఐదేళ్లుగా నీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వ్యవసాయం పండుగలా సాగింది.

– మారిముత్తు, కారూరు

ఐదేళ్లు సుభిక్షంగా ఉన్నాం



రాజు మంచివాడైతే రాజ్యం సుభిక్షంగా ఉంటుంది. ప్రజలు సుఖంగా ఉంటారు. ప్రకృతి సహకరిస్తుంది. ఈ ఐదేళ్లు కరువుకాటకాలు లేకుండా రైతులు సుభిక్షంగా ఉన్నారు. దానికి నేనే సాక్ష్యం. పెన్నక్క చెరువు ఆయకట్టు పరిధిలో మా గ్రామం ఉంది. గతంలో వర్షాలు లేక తాగునీటికి కూడా కష్టాలు పడ్డాం. ఈ ఐదేళ్లు ఏటా పెన్నక్కచెరువు నిండింది. రైతు సుభిక్షంగా ఉన్నాడు. అలాంటిదే మళ్లీ రావాలి.

– గాలి రాజారెడ్డి, విశ్వనాథపుర అగ్రహారం, కోట

విశ్వసనీయతకే మా ఓటు



ఓట్ల కోసం అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కుతున్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే నాయకుడు కావాలి. అన్ని వేళలా నేనున్నానంటూ భరోసా కల్పించాలి. ఎన్నికల్లో చెప్పిన మాటకు కట్టుబడి అడుగులు వేయాలి. అలాంటి విశ్వసనీయత ఉన్న నాయకుడికి ఓటు వేస్తాం. ఎన్నికలప్పుడు మాయమాటలు చెప్పేవారికి బుద్ధి చెబుతాం.

– ఎం.సుబ్బారావు, ఊటుకూరు, సైదాపురం

సాయం చేసిన వారికే అండగా ఉంటాం



చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయంలో సహకారం అందించడంతో పాటు ఎరువులు, పురుగు మందులు, పెట్టుబడికి సాయం అందించే వారికే మేము అండగా ఉంటాం. గతంలో ఉన్న ప్రభుత్వం రైతులకు ఎలాంటి సహకారం అందించలేదు. నేటి ప్రభుత్వం గ్రామంలోనే అన్ని అందేలా చర్యలు చేపట్టింది. వ్యవసాయం దండుగ అన్న వారికి ఓటు ఎలా వేస్తాం? ఆదుకున్న వారికి అండగా ఉంటాం. – చిన్నయ్య, అద్దెపల్లి, చిల్లకూరు


రైతులకు మేలు చేసే వారికే ఓటు



గతంలో వ్యవసాయం దండగ అన్నారు. పంటల సాగులో కనీస సాయం చేయలేదు. అప్పులు తీర్చే మార్గం లేక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నాయకుడంటే నేను ఉన్నాను అని ఆదరించాలి. ధైర్యం చెప్పాలి. చేతనైన సాయం అందించాలి. రైతుల బాగోగులు చూడాలి. రైతులను అన్ని విధాలా ఆదుకున్న నాయకుడికే అండగా ఉండాలనుకుంటున్నాం.


– కొండపల్లి విజయభాస్కర్‌రెడ్డి, తిప్పగుంటపాళెం, చిల్లకూరు

అండగా ఉండే నాయకుడికే ఓటు..



రైతు సంక్షేమం కోసం నిత్యం పాటు పడుతూ వారికి అండగా ఉండే నాయకుడికే ఓటు వేస్తాం. గతంలో రైతుకు వరాల జల్లు కురిపించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక పట్టించుకోలేదు. నట్టేట ముంచిన పార్టీకి ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేయం. ఎన్నికలప్పుడు మాయమాటలు చెప్పే నేతకు బుద్ధి చెబుతాం. రైతుకు అనునిత్యం అండగా ఉన్న నేతకు అండగా ఉంటాం. – యల్లంరాజు వరప్రసాద్‌రాజు, లింగసముద్రం, సైదాపురం

మేలు చేసే ప్రభుత్వానికే మా మద్దతు



రైతు సంక్షేమం కోరుకునే ప్రభుత్వానికి ఓటు వేస్తాం. మంచి చేసే నాయకుడిని సీఎంను చేస్తే రైతుల కష్టాలు తీరుతాయి. గతంలో కన్న ఇప్పుడు నిమ్మ, వరి పంటలు పండించే రైతు ఆర్థికంగా ఎదుగుతున్నారు. ఇంకా రైతు ఆర్థికంగా బలపడాలంటే రైతు కష్ట సుఖాలు తెలుసుకుని మేలు చేకూర్చే వ్యక్తిని గెలిపించుకోవాలి. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది. ప్రజలు బాగుంటారు. – కే.సుబ్బారెడ్డి, ఏపూరు, రాపూరు

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోండి

గూడూరు రూరల్ : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్లను సద్వినియోగం చేసుకోవాలని గూడూరు నియోజకవర్గ ఆర్వో ఎం.కిరణ్‌కుమార్ కోరారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల విధు ల్లో పాల్గొనే ఉద్యోగులు ఫారం–12ను శాసన సభ, లోక్‌సభకు వేర్వేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. ఫారం–12తోపాటు ఎన్నికల విధుల నియామక ఉత్తర్వులు, ఓటరు ఐడీ, ఉద్యోగ గుర్తింపు కార్డును జతపరిచి 22వ తేదీలోగా తహసీల్దార్ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు పొందిన వారు మే 5న సంబందిత కేంద్రాల్లో అందజేయాలన్నారు. ఈ సారి తపాలా ద్వారా పోస్టల్ బ్యాలెట్లను పంపడాన్ని రద్దు చేసినట్టు పేర్కొన్నారు.

21న నామినేషన్ల స్వీకరణ ఉండదు

ఈ నెల 21వ తేదీ ఆదివారం సెలవు కావడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా 4 సెట్ల నామినేషన్లను దాఖలు చేయవచ్చని, ఎమ్మెల్యే అభ్యర్థి రూ.10 వేలు, ఎంపీ అభ్యర్థి రూ.25 వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు.